

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

ములుగు - మహబూబాబాద్

జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ

మంగళవారం | 24 | మార్చి | 2026 ◆ పేజీలు : 10


## పదో తరగతి పరీక్షల సరళిని పరిశీలించిన : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 23 ( ప్రజా జ్యోతి ):** పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణలో భాగంగా పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని జెడ్పీహెచ్ఎస్, సెయింట్ ఆల్ఫోన్సస్ హెచ్ఎస్, సెయింట్ మేరీస్ హెచ్ఎస్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

మిగతా 2 లో...



2 లో..

# పేదోడికి గ్యాస్ లేదు..

## అధికారుల జాడే లేదు..!

- హోటళ్లలో మాత్రం పదుల సంఖ్యలో సిలిండర్లు..
- పర్వతగిరిలో ఎల్పీజీ దందా ఎవరో వీరికి అండ..?
- సబ్సిడీ గ్యాస్‌పై బహిరంగ దోపిడీ..
- పేదలు సిలిండర్ కోసం ఎదురు చూపులు.. అధికారులు మౌనం ఎందుకు..?
- రైడ్స్ లేవు,చర్యలు లేవు, బాధ్యత ఎవరిది..?
- గ్యాస్ మాఫియా ముందుకు.. ప్రభుత్వ యంత్రాంగం వెనుకకు..?
- పేదోడికే దొరకని గ్యాస్.. హోటల్ కిచెన్లలో ఎలా మండుతోంది..?

## ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి



**హనుమకొండ మార్చి 23 (ప్రజా జ్యోతి)** ప్రజావాణి అర్జీలను వెంటనే పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను అందించగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, అదనపు కలెక్టర్ ఎన్. రవి స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు 127 అర్జీలను కలెక్టర్, అదనపు కలెక్టర్లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను సంబంధిత శాఖల వారీగా త్వరగాపరిష్కరించాలన్నారు. పరిష్కరించిన దరఖాస్తుల సమాచారాన్ని సంబంధిత అర్జీదారులకు ఆయా శాఖల అధికారులు తెలియజేయాలన్నారు. ఇటీవల జరిగిన దిశా కమిటీ సమావేశంలో వివిధ మండలాల్లో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాల కోసం స్థలాల కేటాయింపు అంశం గురించి చర్చించడం జరిగిందని, కాజీపేట, హనుమకొండ, ధర్మసాగర్, వేలేరు, హసన్ పర్తి మండలాల తహసిల్దార్లు ఆరోగ్య ఉప కేంద్రాల కోసం స్థలాలను గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డి ఆర్ డి ఓ మేన శ్రీను, జడ్పీ సీఈవో శేషాద్రి పాల్గొన్నారు.

## సినిమా రంగంలో రాణించే యువతకు నా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది

- డైరెక్టర్ వేణు ఊడుగుల.
- గ్రామస్థుల ఆధ్వర్యంలో వేణు ఊడుగులకు ఘన సన్మానం.
- ఉప్పరపల్లిని లంబాడిపల్లె తరహాలో తీర్చిదిద్దుతా..
- రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గద్దర్ అవార్డు అందుకోవడం గర్వకారణం పులి దేవేందర్ ముదిరాజ్.



**చెన్నారావుపేట మార్చి 23 (ప్రజా జ్యోతి)** సినీ రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, దర్శకుడిగానే కాకుండా నిర్మాతగానూ రాణిస్తున్న వేణు ఊడుగులను ఆయన సొంత గ్రామమైన ఉప్పరపల్లి గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఇటీవల వేణు ఊడుగుల

మిగతా 2 లో...

## ములుగు జిల్లా కోర్టుకు

# బాంబు బెదిరింపు..?

- హుటాహుటిన తనిఖీలు చేపట్టిన పోలీసులు
- బాంబు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు కోర్టు అధికారులు



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు సోమవారం ములుగులో కలకలం రేపింది,కోర్టులో బాంబు పెట్టినట్టు గుర్తు తెలియని వ్యక్తులు ఈ మెయిల్ ద్వారా పంపారు. కోర్టులకు వరుసగా

మిగతా 2 లో...

## సినిమా రంగంలో రాణించే యువతకు నా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుంది



(మొదటి పేజీ తరువాయి... )

నిర్మించిన 'రాజు వెడ్స్ రాంబాయి' చిత్రం ఘనవిజయం సాధించడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర ఉత్తమ సినిమాగా గద్దర్ అవార్డును కైవసం చేసుకుంది. ఈ పురస్కారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్న వేణును అభినందిస్తూ.. పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, యువకులు జూబ్లీహిల్స్‌లోని ఆయన కార్యాలయంలో శాలువాతో సత్కరించి, స్మారక చిహ్నాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ సమన్వయకర్త పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామం నుండి సినీ పరిశ్రమకు వెళ్లి, కష్టపడి ఈ స్థాయికి ఎదిగిన వేణు ఊడుగుల నేటి యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు. గ్రామంలోని యువకులను సినీ రంగంలో ప్రోత్సహించేందుకు ఆయన ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రస్తుత సర్పంచ్ చిలపాక మొగిలి మాట్లాడుతూ.. తన తండ్రి కొమ్మాలు ఆశయాలకు అనుగుణంగా వేణు గ్రామానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఏప్రిల్ 1న గ్రామంలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు వేణును ఆహ్వానించగా, ఆయన సానుకూలంగా స్పందించారు. సన్మాన గ్రహీత, డైరెక్టర్ వేణు ఊడుగుల మాట్లాడుతూ భావోద్వేగానికి లోనయ్యారు. తన ఎదుగుదలలో గ్రామస్తుల ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. సినీ రంగంలోకి రావాలనుకునే ప్రతిభావంతులైన యువతకు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. త్వరలోనే మన గ్రామ ప్రజలతో ఒక సినిమా తీస్తాను. లంబాడిపల్లె గ్రామమే నాకు స్ఫూర్తి అని ఆ తరహాలోనే ఉప్పరపల్లికి మంచి పేరు తీసుకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీలపాక మొగిలి, మాజీ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి, ప్రభుత్వ టీచర్ పులి దేవేందర్, ఉడుగుల శ్రీనివాస్, చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, ఎండి భాష మీయా, కుక్కల కుమార్, చించెట్టి క్రాంతి, అందే శంకర్, మెరుగు కుమారస్వామి, ఉడుగుల రిషిత, అనుమండ్ల మధు, బొబ్బల సృజన్, ఎండి గుండ్ల పెల్లి శ్రీనివాస్, పల్లకొండ రవి, పల్ల కొండ ఎల్లస్వామి, శ్రీనివాస్, దామర కొండ రాజు, మధు, లక్ష్మణ్ కోన్ రెడ్డి, వర్షిత్ రాజ్, కుమార్, పులి రంజిత్, రాజు, ఉడుతల రాజు, మండ సందీప్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు..?

(మొదటి పేజీ తరువాయి... )

వస్తున్న బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే ఏపీ, తెలంగాణలో పలు జిల్లా కోర్టులకు బెదిరింపుల కలకలం రేపగా, సోమవారం ములుగు జిల్లా కోర్టుకు కూడా అలాంటి హెచ్చరిక వచ్చింది. ములుగు జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు రావడంతో ములుగు డిఎస్పీ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అప్రమత్తమై ఆగంతకుల నుండి ఈ మెయిల్ రావడంతో వెంటనే చర్యలు ప్రారంభించారు. పోలీసులు కోర్టు ప్రాంగణాన్ని ఖాళీ చేయించి, పూర్తిగా తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రతి మూలను క్షుణ్ణంగా పరిశీలించి బాంబ్ లేదని తేల్చి చెప్పారు. ఈ ఘటనతో కోర్టు పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల కాలంలో వరుసగా ఇలాంటి బెదిరింపులు రావడంతో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించారు. కాగా బాంబు స్క్వాడ్ తనిఖీల అనంతరం జిల్లా కోర్టు యదావిధిగా నడిచింది. ఈ సందర్భంగా డిఎస్పీ కిషోర్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. ఇది ఆకతాయిలు చేసిన పనిగా తేల్చారు. వారిని త్వరలో గుర్తించి పట్టుకుంటామని తగిన శిక్ష ఉంటుందని తెలిపారు.

## పదో తరగతి పరీక్షల సరళిని పరిశీలించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి... )

సందర్శించి, పరీక్షల సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ విధానం, సదుపాయాలను, వైద్య శిబిరాన్ని పర్యవేక్షించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ తో లోపలికి ఎవ్వరినీ అనుమతించవద్దని స్పష్టం చేశారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ప్రహరీ గోడ సరిగా లేని చోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పరీక్షలు నిష్పాక్షికంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పేదోడికి గ్యాస్ లేదు..
# అధికారుల జాడే లేదు..!

- హోటళ్లలో మాత్రం పదుల సంఖ్యలో సిలిండర్లు..
- పర్వతగిరిలో ఎల్పీజీ దందా ఎవరో వీరికి అండ..?
- సబ్సిడీ గ్యాస్‌పై బహిరంగ దోపిడీ..
- పేదలు సిలిండర్ కోసం ఎదురు చూపులు.. అధికారులు మౌనం ఎందుకు..?
- రైడ్స్ లేవు, చర్యలు లేవు, బాధ్యత ఎవరిది..?
- గ్యాస్ మాఫియా ముందుకు.. ప్రభుత్వ యంత్రాంగం వెనుకకు..?
- పేదోడికే దొరకని గ్యాస్.. హోటల్ కిచెన్లలో ఎలా మండుతోంది..?

**పర్వతగిరి, మార్చి 23 (ప్రజాజ్యోతి):** పేదల కోసం ఉద్దేశించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు అందక మహిళలు ఇబ్బందులు పడుతుంటే హోటళ్లలో మాత్రం వరుసగా సిలిండర్లు వినియోగం అవుతున్న దృశ్యాలు వరంగల్ జిల్లా పర్వతగిరి స్థానికులను ఆగ్రహానికి గురిచేస్తున్నాయి. ఇంకా ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఈ మొత్తం వ్యవహారం జరుగుతుండగా సంబంధిత అధికారుల జాడ మాత్రం ఎక్కడా కనిపించడంలేదు! వాణిజ్య అవసరాలకు కమర్షియల్ గ్యాస్ వినియోగించాల్సిన చోట, తక్కువ ధరలో లభించే డొమెస్టిక్ సిలిండర్లను కొందరు వ్యాపారులు పెద్ద ఎత్తున సేకరించి హోటళ్లలో వినియోగిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనివల్ల గృహ వినియోగదారులకు





సరఫరా తగ్గిపోతోందని స్థానికులు అంటున్నారు. ఇటీవలి కాలంలో డొమెస్టిక్ ఎల్పీజీ గ్యాస్ కొరత తీవ్రంగా మారుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గృహ వినియోగదారులు గ్యాస్ సిలిండర్ల కోసం రోజులు తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. బుకింగ్ చేసిన తర్వాత కూడా సరఫరా ఆలస్యమవుతుండటంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బుకింగ్ చేసినా 10–15 రోజులు గ్యాస్ రాకపోవడం ఏజెన్సీల వద్ద స్పష్టమైన సమాచారం లేకపోవడం బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వంట కోసం మళ్లీ మట్టికట్టెలపై ఆధారపడాల్సిన పరిస్థితి. స్థానికులు చెబుతున్నదేమిటంటే, డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు హోటళ్లకు, వ్యాపార సంస్థలకు మళ్లిస్తున్నారని ఆరోపిస్తున్నారు. గృహ వినియోగానికి ఇవ్వాల్సిన గ్యాస్‌ను వాణిజ్య అవసరాలకు వినియోగించడం వల్లే కొరత తీవ్రంగా ఉందని ప్రజలు అంటున్నారు. గ్యాస్ కోసం ఎన్ని సార్లు ఏజెన్సీ చుట్టూ తిరగాలి? పిల్లలకు వంట చేయడమే కష్టంగా మారింది" అంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోంది. తనిఖీలు చేయాల్సిన అధికారులు మౌనం వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. వెంటనే గ్యాస్ సరఫరా సక్రమంగా చేయాలి, అక్రమంగా వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి, ప్రతి వినియోగదారుడికి సమయానికి సిలిండర్ అందేలా చర్యలు చేపట్టాలి, ప్రాణాధారమైన వంట గ్యాస్ కూడా అందకపోతే ఎలా?" అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



# అక్రమ అరెస్టులతో బీజేపీ ప్రజా ఉద్యమాలను ఆపలేరు

- ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు పోరాటం ఆగదు
- బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి



**ఆత్మకూరు, మార్చి 23 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనను ప్రశ్నిస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఎన్. రామచంద్రరావు ఇచ్చిన అసెంబ్లీ ముట్టడి పిలుపును అడ్డుకోవడం అప్రజాస్వామికమని బీజేపీ ఆత్మకూర్ మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు. పోలీసులు అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్నాళ్లవుతున్నా, ఎన్నికల సమయంలో ప్రజలకు ఆశచూపిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు ₹2500 నగదు సాయం, పెళ్లి అయిన ఆడపిల్లలకు తులం బంగారం, రైతు భరోసా కింద ఎకరాకు ₹15,000 పెట్టుబడి సాయం, కౌలు రైతులకు 12000 పెట్టుబడి సాయం, నిరుద్యోగ యువతకి 4000, చేయూత పెన్షన్లు మరియు గృహజ్యోతి పథకాలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అక్రమ అరెస్టులు చేయడం, కాంగ్రెస్ పార్టీ వైపల్యానికి నిదర్శనం. ఇప్పటికైనా ప్రభుత్వం అక్రమ అరెస్టులు మానుకొని, ప్రజలను వంచించకుండా తక్షణమే ఆరు గ్యారంటీలను బేషరతుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులతో తమ గొంతు నొక్కలేరని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఆయన తెలిపారు అరెస్ట్ అయినవారిలో మాజీ మండల అధ్యక్షులు బలవంతుల రాజు, ఇర్సడ్ల సదానందం, మండల ప్రధాన కార్యదర్శి బయ్య పైడి,మండల ఉపాధ్యక్షులు పీసాల సాంబయ్యలు ఉన్నారు.

## ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

**హనుమకొండ మార్చి 23(ప్రజా జ్యోతి)**కాకతీయ మెడికల్ కాలేజ్ పరిధిలో ప్రాజెక్ట్ టెక్నికల్ సపోర్ట్–III (ఒక పోస్టు) నియామకానికి అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కాలేజ్ ప్రిన్సిపల్ తెలిపారు. ఈ నియామకం కాంట్రాక్ట్ విధానంలో పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన జరుగుతుంది.ఎంపికైన అభ్యర్థి ఐసీఎంఆర్ ప్రాజెక్ట్ "సెంటినెల్ సర్వైలెన్స్ ఫర్ మెనింజైటిస్"లో భాగంగా ఎంజీఎం పెడియాట్రిక్ వార్డు, వరంగల్, కేఎంసీ హనుమకొండ పరిధిలో సేవలు అందించాల్సి ఉంటుంది.దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ మార్చి 30, 2026గా నిర్ణయించారు. దరఖాస్తు ఫారమ్‌లు కాలేజ్ అధికారిక వెబ్‌సైట్ www.kmcwgl.comలో అందుబాటులో ఉంటాయి.అభ్యర్థులు పూర్తి వివరాల కోసం కాలేజ్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని ప్రిన్సిపల్ సూచించారు.

## దళితాభివృద్ధి దిశగా మరింత సేవలు అందించాలి

- రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ అధ్యక్షుడు ప్రీతంకు జన్మదిన శుభాకాంక్షలు,టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు బందెల రాజభద్రయ్య



**హసన్‌పర్తి,మార్చి–23(ప్రజాజ్యోతి ):**రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ అధ్యక్షులు నాగరిగారి ప్రీతంకు టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు బందెల రాజభద్రయ్య జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాజభద్రయ్య హైదరాబాద్‌లోని ప్రీతం నివాసంలో జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రీతంకు ఆయన చిత్రపటంతో కూడిన జ్ఞాపికను బహుకరించారు.ఈ సందర్భంగా రాజభద్రయ్య మాట్లాడుతూ ప్రీతం ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్రంలో దళితుల ఆర్థికాభివృద్ధి కోసం మరింతగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు పత్తి కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ విభాగం నాయకులు అచ్యుత్ రమేష్‌బాబు, దబ్బేట రమేష్, హర్షం అశోక్, నత్తి కోర్నెల్, బొడ్డు ప్రసాద్, విష్ణు, క్రాంతి, ఆరూరి సాంబయ్య, సర్దార్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మర్యాద పురుషోత్తముడిగా శ్రీరాముడి అలంకరణ

- భక్తుల కోలాహలం మధ్య "శ్రీరామ జయ రామ" నినాదాలతో ఆలయం మారుమోగింది



**హనుమకొండ మార్చి 23 (ప్రజా జ్యోతి )**చారిత్రక రుద్రేశ్వరాలయంలో జరుగుతున్న సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఐదవ రోజుకు చేరుకుని సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. భక్తుల కోలాహలం మధ్య "శ్రీరామ జయ రామ" నినాదాలతో ఆలయం మారుమోగింది.ఈ సందర్భంగా స్వామివారికి నక్షత్ర సహిత అష్టాదశ ఘన పరివేష్టితంగా విశ్వక్సేన పూజ, పంచసూత్ర అనిపాత్య, మూలమంత్ర యుక్తంగా పురుషసూక్త విధానంతో పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీమద్ వైష్ణవ సంప్రదాయం ప్రకారం స్వామివారిని మర్యాద పురుషోత్తముడిగా అలంకరించి, చిత్రాన్న నైవేద్యం, నిరాజన, మంత్రపుష్పం సమర్పించారు.యాగశాలలో నవగ్రహ, అష్టదిక్పాలక, వైకుంఠ పరిషత్ హోమం, పంచసూక్త హవనం, సుదర్శన హోమం వంటి కార్యక్రమాలను లోకకళ్యాణార్థం నిర్వహించారు.ఈ సందర్భంగా అర్చకులు శ్రీరాముడి మహిమను వివరించారు. ఇక్ష్వాకు వంశంలో జన్మించిన శ్రీరాముడు అపార సంకల్పశక్తి కలవాడని, ఇంద్రియజయుడని, సమస్త విద్యల్లో ప్రావీణ్యం కలిగినవాడని, హిమవంతుని వంటి ధైర్యం గలవాడని చెప్పారు. "శ్రీరామ నామమే జిహ్వాకు స్థిరమై ఉంటుంది, శ్రీరామ కరుణే లక్ష్మీకరమై ఉంటుంది" అనే భావనతో భక్తి శిఖామణి రామదాసు శ్రీరాముడి మహిమను గానించారు అని తెలిపారు.అలాగే బుధ కౌశిక మునికి స్వప్నంలో పరమేశ్వరుడు ఉపదేశించిన "శ్రీరామ రక్షా స్తోత్రం"మహిమాన్వితమైందని, దీన్ని నిత్యం పారాయణం చేస్తే దీర్ఘాయుష్షు, సుఖసంపదలు, విజయాలు కలుగుతాయని, మానసిక భయాందోళనలు తొలగుతాయని వివరించారు.ఈ కార్యక్రమానికి రడం కృష్ణమూర్తి–శ్రీదేవి దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి. అనిల్ కుమార్ పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, చెరుకుపల్లి శ్రీ వాత్సవాచార్యులు, మణికంఠ శర్మ అవధాని, ప్రణవ్, సందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అధికారాన్ని కోల్పోయి విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

- ఆరు హామీలతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పాలన
- అప్పుల భారాన్ని భరిస్తూ అభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం



**హసన్‌పర్తి,మార్చి–23(ప్రజాజ్యోతి ):**అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు అనవసర విమర్శలకు దిగుతున్నారని హసన్‌పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ విమర్శించారు. ఆరు హామీల అమలుకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని తెలిపారు.బీఆర్ఎస్ పాలనలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, వారి కాలంలో చేసిన సుమారు ఎనిమిది లక్షల యాభై వేల కోట్ల అప్పుల వడ్డీలను ప్రస్తుత ప్రభుత్వం చెల్లిస్తోందని పేర్కొన్నారు. రేయింబవళ్ళు శ్రమించినా ఆ అప్పులు పూర్తిగా తీరడం లేదన్నారు. అవినీతితో రాష్ట్రాన్ని నాశనం చేశారని ఆరోపించారు.బీఆర్ఎస్ ఇచ్చిన హామీలపై స్పందిస్తూ, తులం బంగారం, దళిత బంధు, తొలి దళిత ముఖ్యమంత్రి, కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగం, భూమిలేని వారికి మూడు ఎకరాల భూమి వంటి హామీలు అమలు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే నియామక ప్రకటనలు జారీ చేసి పరీక్షలు నిర్వహించి డెబ్బై వేల మందికి ఉద్యోగాలు కల్పించిందని గుర్తు చేశారు.పది సంవత్సరాల పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ప్రస్తుతం ప్రతి కుటుంబానికి సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు, ఐదు వందల రూపాయలకు వంట గ్యాస్, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతుల రుణమాఫీ వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు.రైతుబంధు పేరుతో పెద్ద ఎత్తున భూములు కలిగిన వారికి ప్రయోజనం కల్పించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. కాళేశ్వరం నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఇంజనీర్లు చెప్పినా పట్టించుకోలేదని, దానిలో భారీ అవినీతి జరిగిందని పేర్కొన్నారు.విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ కొత్త సమగ్ర పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నామని, పేద పిల్లలకు ఉచిత విద్య అందించేందుకు అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలు ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ ఉద్యోగులకు జీవిత బీమా, రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ జీవన బీమా పథకం అమలు చేస్తున్నామని చెప్పారు. కొత్తగా రెండు లక్షల మందికి పింఛన్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.ప్రజలు బీఆర్ఎస్ పాలనపై విసిగి కాంగ్రెస్ పార్టీకి వరుసగా మద్దతు ఇస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తంగెళ్లపల్లి తిరుపతి, చల్లా రాకేష్ రెడ్డి, కనపర్తి కిరణ్, బత్తుల స్వాతి, లావణ్య సంతోష్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వి ఎన్ ఆర్ జన్మదిన వేడుకలు



**శాయంపేట మార్చి 23 ప్రజా జ్యోతి:** వంగాల నారాయణరెడ్డి 57వ జన్మదిన వేడుకలను తన అభిమానులు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జన్మదిన సందర్భంగా ఎస్వికేకే ఫంక్షన్ హాల్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీంతో కొంతమంది యువకులు రక్తదానం చేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నారాయణ రెడ్డి అభిమానులు ఆకాంక్షించారు. రక్తదానం చేయడం ద్వారా మరి ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. జన్మదిన వేడుకను సేవా కార్యక్రమంగా మార్చడం అభినందనీయం అని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైనాల రాజేందర్, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్,కోప్పుల సర్పంచ్ మామిడి అశోక్, అప్పయ్యపల్లి సర్పంచ్ వినయ్,మాజీ సర్పంచ్ సంజీవ్,గడిపే విజయ్, పోతు రమణారెడ్డి చిలుకల పైడి బగ్గి రమేష్, గౌస్,తోట కుమారస్వామి, సమ్మిరెడ్డి నాని,సంతోష్, మండల యూత్ అధ్యక్షులు మారపల్లి మోహన్, తుడుం వెంకటేష్ పత్తిపాక ఉప సర్పంచ్ తుడుం రాజు,బేర్గు రాకేష్,శ్రీపతి అశోక్, బాపు శ్రీను, బుర్ర విజయ్, బత్తిని తిరుపతి మస్కే భాస్కర్ సుమన్ కుక్కల గణేష్ ముజ్జిగిరి వేణు కాట్రపల్లి ఉపసర్పంచ్ సంఘాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## భారత్ గ్యాస్ గోదాం ను తనిఖీ చేసిన తాసిల్దార్



**శాయంపేట మార్చి 23 ప్రజా జ్యోతి :** శాయంపేట గ్రామ శివారులోని భారత్ గ్యాస్ గోదాం ను తాసిల్దార్ ఆర్ ప్రవీణ్ కుమార్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. భారత్ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలోని నిలువ మరియు పంపిణీ రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి, శాయంపేట మండలంలో భారత్ గ్యాస్ వినియోగదారులు ఎంతమంది ఉన్నారు అని నిర్వాహకుడిని అడిగి తెలుసుకున్నారు. గోదాం దగ్గరికి సిలిండర్ల కోసం వచ్చిన వినియోగదారులను మీకేమన్నా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని అక్కడున్న వినియోగదారులకు సూచించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ శాయంపేట మండలంలో మొత్తం గ్యాస్ కనెక్షన్లు 1100 ఉన్నాయన్నారు. గోదాంలో ఇప్పటివరకు గృహ అవసరాల సిలిండర్లు 440 మరియు వాణిజ్య అవసరాల సిలిండర్లు 32 అందుబాటులో ఉన్నాయని గృహ వినియోగదారులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. వినియోగదారులు గ్యాస్ బుక్ చేసిన వెంటనే కాలమాన ప్రకారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం పత్తిపాక శివారులోని శ్రీ వెంకటేశ్వర క్రషర్ను పరిసర ప్రాంతాలను పరిశీలించారు. క్రషర్ వలన రైతులకు ఎలాంటి నష్టం జరిగినా సహించేది లేదని ఆయన తెలిపారు.క్రషర్ కు సంబంధించిన రిజిస్ట్రేషన్ పేపర్లు చూపించాలని క్రషర్ సూపర్వైజర్ ను కోరగా హనుమకొండ ఆఫీసులో ఉన్నాయని బదులు ఇవ్వగా రేపు తక్షణమే తాసిల్దార్ ఆఫీస్ కు తీసుకు రావాలని ఆదేశించారు. వారి వెంట ఎమ్మార్వై రమేష్ కన్నా ,జిపిఓ వంగేటి సత్యం తదితరులు ఉన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ మెగా మెడికల్ క్యాంప్

- 5000 మంది గిరిజనులకు ఉచిత వైద్య సేవలు



**మహాముత్తారం,మార్చి 23. ప్రజాజ్యోతి** జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ఆధ్వర్యంలో భూపాలపల్లి పోలీస్ శాఖ తరపున అడవి(మహా) ముత్తారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పెగడపల్లి ఆశ్రమ పాఠశాలలో ఈనెల 25న "పోలీస్ మెగా మెడికల్ క్యాంప్" నిర్వహించబడుతుందని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ తెలిపారు.మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద గుత్తికోయ గిరిజన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టబడుతోందన్నారు.ఈమెగా మెడికల్ క్యాంప్‌లో హైదరాబాద్ యశోద హాస్పిటల్‌కు చెందిన స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం,భూపాలపల్లి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వైద్యులు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్లు మరియు సుమారు 30 మంది వైద్యులు పాల్గొననున్నారు.అదేవిధంగా పలివెల,అడవి ముత్తారం,భూపాలపల్లి, మహాదేవపూర్,కాటారం మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు మరియు పారా మెడికల్ సిబ్బంది కూడా పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించనున్నారు.ఈ సందర్భంగా సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జడ్పీటీసీలు, గ్రామ పెద్దలు మరియు ఆర్ఎంపీ డాక్టర్లు తమ గ్రామాల నుండి నిరుపేద గిరిజన ప్రజలను ఈ వైద్య శిబిరానికి తరలించి, వారికి వైద్య సేవలు అందేలా సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ వైద్య శిబిరంలో గుండె, మూత్రపిండాలు, జనరల్ మెడిసిన్, స్త్రీ వ్యాధులు, కంటి, చర్మ, చెవి–ముక్కు–గొంతు, ఎముకలు మరియు కీళ్ల నిపుణులు సేవలు అందించనున్నారు. అదనంగా రక్త పరీక్షలు, 2D ఎకో, ఈసీజీ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయి.అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయబడతాయి.ఈకార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ సూచించారు.

# ఘనంగా భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రులు

- భక్తుల సేవలో మార్వాడీ మిత్ర మండలి – 50 కూల్ వాటర్
- క్యాన్ల బహుకరణ ఈవో రామాల సునీత ఆధ్వర్యంలో







**హనుమకొండ, మార్చి 23 (ప్రజా జ్యోతి )**చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళీ దేవస్థానం లో వసంత నవరాత్ర మహోత్సవాలు ఐదవ రోజుకు చేరుకుని సోమవారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి.ఐదవ రోజు కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం అనంతరం కల్పోక్త ప్రకారం విశేష జనహనామార్చనాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లక్ష కరవీర (గులాబిరంగు గన్నేరు) పూలతో ప్రత్యేక అర్చనలు చేసి నివేదనలు సమర్పించారు. తరువాత భక్తులకు ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ రోజు కార్యక్రమాలకు శ్రీ కుందూరు అనిల్ రెడ్డి – అనిత దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు.దేవస్థానానికి విచ్చేసే భక్తుల దాహార్తి తీర్చేందుకు వరంగల్ మార్వాడీ మిత్ర మండలి సభ్యులు అర్జున్, ఉత్తమ్, ముఖేష్, రమేష్, దినేష్, హితేష్, భరత్, వినయ్ కేతారాం, క్రైలేష్, సురేష్ తదితరులు 50 కూల్ వాటర్ క్యాన్లను దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రామల సునీతకు అందజేశారు. ఈ కార్యక్రమం ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మయూరి రామేశ్వరరావు, జారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, శ్రీధర్‌రావు సమక్షంలో జరిగింది.ఈ సందర్భంగా దేవాలయ హుండీ లెక్కింపు కార్యక్రమం కూడా నిర్వహించారు. ఖమ్మం జిల్లా సహాయ కమిషనర్ ఎం. వీరస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ లెక్కింపులో హుండీ ఆదాయం రూ. 1,08,46,744గా నమోదైంది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు మరియు సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.ఈ వివరాలను దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రామల సునీత తెలిపారు.

## పిల్లల చదువు పెళ్లిళ్లు వారి భవిష్యత్తుకు బీమా ఒక బలమైన పునాది..!

- ఏకాశీలా పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు కాగితాల జగన్నాథాచారి




**సంగెం,మార్చి23(ప్రజాజ్యోతి ):**మనిషి భౌతికంగా దూరమైనా వారు కల్పించిన బీమా రక్షణ ఆ కుటుంబానికి నీడలా నిలుస్తుందని,కష్టకాలంలో కన్నీళ్లను తుడవలేకపోయినా ఆర్థిక ఇబ్బందుల నుండి కుటుంబాన్ని గట్టెక్కించేదే నిజమైన భరోసా అని కుంటపల్లి ఏకాశీలా పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడు కాగితాల జగన్నాథాచారి అన్నారు.సోమవారం రోజున కుంటపల్లి గ్రామంలో ఏకశిలా పురుషుల పొదుపు పరస్పర సహాయక సహకార (పరిమిత)సంఘంలోని సభ్యులుగా ఉన్న కడుదూరి సంజీవ ఇటీవల మృతి చెందడం జరిగింది.వీరి భార్య నామినిగా ఉన్న కర్దూరి అరుణకి అభయనిధి ఇన్సూరెన్స్ తో పాటు ఒక్కటి క్లైమ్,రెండు క్లైమ్,బోనస్,పొదుపులు కలిపి మొత్తం ఇన్సూరెన్స్ రూ.83,661/–.సంఘ కార్యాలయంలో ఆర్థిక చేయూత డబ్బులు అందజేశారు. వారు మాట్లాడుతూ..గ్రామాల్లో పొదుపు సంఘాలు ఏర్పాటు కుటుంబ ఆర్థిక అవసరాల కోసం ఎంతో ఉపయోగపడతాయని,పొదుపు సంఘాల ద్వారా కుటుంబ ఆర్థిక సహాయ సహకారాలు తీర్చుకునేందుకు ఉపయోగపడే విధంగా అందించడం జరుగుతుందని తెలిపారు.గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి సభ్యులు కొత్తగా సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిర్ర మొగిలి,డైరెక్టర్లు చింతాకుల సురేందర్,మాడిశెట్టి వీరస్వామి, చిర్ర స్వరాజ్,రావుల శ్రీనివాస్,రావుల రమేష్,మాజపత్రి వీరభద్రయ్య,చిర్ర సంపత్,చిర్ర రాజు,మెట్టిపల్లి బాబు,సంఘ గణకుడు,కూచన కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పార్థివ దేహానికి కౌన్సిలర్ శ్రద్ధాంజలి



**వర్ధన్నపేట మార్చి 23, ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట పట్టణ పరిధిలోని 7వ డివిజన్‌కు చెందిన బొంత కర్రమ్మ (ఎల్లమ్మ) సోమవారం తెల్లవారుజామున సుమారు 3:00 గంటల ప్రాంతంలో గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషాద విషయం తెలుసుకున్న వెంటనే, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఆదేశాల మేరకు 7వ డివిజన్ కౌన్సిలర్ తిరుపతి సురేష్ అక్కడికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో అలకుంట శ్రీను, అలకుంట సుధాకర్, బొంత సుధాకర్, ఓర్సు ఎల్లస్వామి, బొంత రవి, సంపత్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

## పోరాటమే ఊపిరిగా ప్రయాణించిన అమరవీలకు జోహార్లు

- భగత్ సింగ్ ఆశయాలను నెరవేర్చాలి



**ఏటూర్ నాగారం మార్చి 23 ప్రజా జ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, సుఖ్ దేవ్, రాజ్ గురుల వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా చిటమట రఘు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం తమ యువ జీవితాలను త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తిని ప్రతి విద్యార్థి ఆచరణలో పెట్టుకోవాలని పిలుపునిచ్చారు.బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా వీరు చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని, వారి త్యాగాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలి దేశానికి స్వేచ్ఛను అందించడంలో వారు చూపిన ధైర్యసాహసాలు ఆదర్శంగా నిలవాలని అన్నారు.సమాజంలో ఉన్న అన్యాయాలు, రుగ్మతలు, సమస్యలపై పోరాడే ధైర్యం కలిగి ఉండాలని సూచించారు. పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఆయుబ్ ఖాన్, స్టేట్ ఆర్ టి ఏ. డైరెక్టర్ వసంత శ్రీనివాస్,మండల పార్టీ నాయకులు గంపల శివకుమార్,శాపల్లీ గ్రామ కమిటి అధ్యక్షుడు కుక్కల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అక్రమ అరెస్టులు



**నర్సంపేట మార్చి 23 (ప్రజా జ్యోతి )**నర్సంపేట తెలంగాణా బీజేపీ రాష్ట్ర రథసారథి ఎన్. రాంచందర్ రావు పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ని నర్సంపేట నియోజకవర్గ కార్యకర్తలను అసెంబ్లీ ముందు అక్రమ అరెస్ట్ చెయ్యడం జరిగింది..ప్రజా పాలన అందిస్తామని చెప్పి ప్రజలను మోసం చేస్తూ 6 గ్యారంటీలను, 420 హామీలను అమలు చెయ్యకుండా తెలంగాణా రాష్ట్రాన్ని అగమ్యగోచరంగా తయారు చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కొట్లాడుతున్న భారతీయ జనతా పార్టీ నాయకులను అడ్డుకోవడం మంచిది కాదు మరియు మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల కోసం ఎల్లప్పుడూ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అన్నారు

# రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడి కాదు, ప్రజల పాలిట బస్మాసుర హస్తం

- **బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు**



**రాయపర్తి మార్చి 23 ప్రజాజ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో నీ బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో సోమవారం మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ అభయహస్తం కాదు – బస్మాసుర హస్తం 2026 – 2027 బడ్జెట్ అంకెల గారడీ అభయహస్తం కాదు ప్రజల పాలిట బస్మాసుర హస్తం అయింది. అభయహస్తం లో 6 గ్యారెంటీ లు, 13 పథకాలు, 420 హామీలు ఉన్నాయి.దింతో పాటు బీసీ డిక్లరేషన్, ఎస్ సి ఎస్ టి డిక్లరేషన్ లు అమలు కాలేదు.రెండు లక్షల రూపాయల రుణమాఫీ సగం మందికి కూడా కాలేదు.మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి మగవారికి డబల్ చేసి దోచుకుంటున్నారు.ఇవన్నీటికి ఈ బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఎదురుచూడగా మొండి చేయ. చూపించారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీ లను ఆశల పల్లకిలో తీసుకెళ్లి, బీసీ లకు హామీలు అమలు చేయక పోగా బీసీలను రాజకీయ రిజర్వేషన్లు పేరిట మొదటి సంవత్సరం రోడ్ల మీద ధర్నాలు, రాస్తారోకోలు తో రాజకీయ ఆర్థిక సామాజికంగా పైకి తీసుకపోతామని మైండ్ గేమ్ ఆడి, ఈ సంవత్సర బడ్జెట్ లో గుండు సున్నాచూపించారు.ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న ఓట్ల పని పూర్తి అయి గెలువగానే బోడి మల్లన్నగా చేసినారు .మా ఓట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, తడిగుడ్డతో గొంతు కోస్తారా?రాజకీయాలకు అతీతంగా మా బీసీలంతా ఐక్యమై మీ బట్టలు ఊడదీసి ఉరికిస్తామని హెచ్చరిస్తున్నాం అన్నారు. బీసీల ఆత్మగౌరాన్ని దెబ్బతీసిన సీఎం రేవంత్ రెడ్డికి రానున్న ఓట్లతో కర్రు కాల్చి వాతలు పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అన్నారు.అలాగే మహిళలకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, యువతకు, రైతులకు, అంగ వైకల్యులకు ఎ ఒక్క వర్గానికి న్యాయం చేయలేదు. పైగా అబద్ధాల మీద అబద్ధాలు ఆడిన సీఎం భరథం పడతాం.అబద్ధాలు, దగా, మోసంలో మన దేశంలోనే కాదు ప్రపంచంలోనే మొదటి స్థానం రేవంత్ రెడ్డికి దక్కింది.ఈ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి నిరోధకరాలు గత ప్రభుత్వం లో మాజీ మంత్రి దయాకర్ రావు మంజూరు ఇచ్చిన నిధులు రాయపర్తి మండలంలో 50 కోట్లకు పైగా పెండింగ్ లో ఉంచారు.ఇప్పటికే చాలా వరకు పనులను రద్దు చేసినారు అన్నారు.ఈ నియోజకవర్గంలో నిధులు తెచ్చే దమ్ము ధైర్యం మీకు లేదు, అనుభవం కూడా లేదు, ఉత్తర ప్రగల్భాలతో కాలం గడుపుతున్నరు . మీరు మొండి వైఖరిలో ఉన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ పై ఉన్న మొండి వైఖరితో అభివృద్ధిని ఆపవద్దు.ఇప్పటికైన పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే అమలేయ్యేటట్టు చూడాలని కోరుతున్నాము.అభివృద్ధి ఆపిన వాళ్ళు ఓట్లను అడిగే అర్హత కోల్పోతారు.మీ తప్పుడు విధానాలు ఇలాగే కొనసాగుతే రానున్న ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెపుతారు .ఈ కార్యక్రమంలో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్ మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, బందెల బాలరాజు, పరుపాటి రవీందర్ రెడ్డి, చిన్నల ఉప్పలయ్య, గొల్లపల్లి రమేష్, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, మేకల మహేష్, పెద్దగోని జీవన్, గారే విష్ణు, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గిరివాణికి ఫిర్యాదుల వెల్లువ

- **అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి.**
- **భూ వివాదాల పరిష్కారం కోసం ఎస్ డి సి కోర్టు నిర్వహణ.**
- **జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్.**





**ఏటూర్ నాగారం మార్చి 23 ప్రజా జ్యోతి** గిరిజనుల సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహించిన గిరివాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం సమావేశ మందిరంలో ప్రజావాణి – గిరివాణి (గిరిజన దర్బార్ ) కార్యక్రమం లో స్వయంగా ప్రజల నుండి దరఖాస్తులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. స్వీకరించారు. గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమానికి 130, ప్రజావాణి కార్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు ప్రధానంగా తమ గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, కొత్త బోర్వెల్ ల ఏర్పాటు, వ్యవసాయ భూముల్లో బోర్ వెల్స్ ఏర్పాటు వంటి పలు అంశాలపై తమ అర్జీలను సమర్పించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.భూ సమస్యలు ఎల్టిఆర్ కేసుల పురోగతి అభ్యంతరాలపై ప్రజల నుండి ఎక్కువగా దరఖాస్తులు వస్తున్నాయని వాటిని సమగ్రంగా పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా భూ వివాదాల పరిష్కారం కోసం ఎస్డిసి కోర్టును వారానికి నాలుగు రోజులు మంగళ, బుధ, గురు, శుక్రవారాలు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు ఏర్పాటు చేయడం జరుతుందని తెలిపారు. ప్రజలు కోరిన మౌలిక సదుపాయాల కల్పన కోసం ఉపాధి హామీ పథకం నిధులు, ఇతర నిధులను ఉపయోగిస్తూ ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేస్తామని వెల్లడించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి, పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి ఐటిడిఎ యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు. చాల్వాయి గ్రామం గోవిందరావు పేట మండలం ములుగు జిల్లా నుండి డబుల్ బెడ్ రూమ్ కి విద్యుత్ లైన్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినరు.కంతన పల్లి గ్రామం కన్నాయి గూడెం మండలం ములుగు జిల్లా నుండి ఆర్ ఓ ఆఫ్ ఆర్ పట్టా భూమి లో కల్టివేషన్ ఉండగా ఫారెస్ట్ అధికారు లు వాహనాలు తీసుకుపోయిన విషయం గూర్చి దరకాస్తు చేసినారు.తాడ్వాయి గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా నుండి పట్టా పాస్ బుక్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.నెల్లి కుదురు మండలమ మహబూబాబాద్ జిల్లా నుండి గిరి వికాస పథకం క్రింద బోరు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.ఏటూర్ నాగారం గ్రామమ ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా నుండి విశ్రాంత ఉద్యోగుల భావన నిర్మాణం ఏర్పాటు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.కల్వపల్లి గ్రామం తాడ్వాయి మండలం మలుగు జిల్లా నుండి వెయిట్ లిఫ్టింగ్ జాతీయ స్థాయి లో ఆడుట గూర్చి దరకాస్తు చేసినారు.మంగపేట మండలమ ములుగు జిల్లా నుండి ఆశ్రమ పాఠశాల భవనం మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.వెంకటాపూర్ మండలమ ములుగు జిల్లా నుండి పట్టా పుస్తకం లో పేరు మార్చుట గుర్చి దరకాస్తు చేసినారు.మేడారం గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా నుండి మేడారం గ్రామం లో అక్రమ వలస దారులను అరికట్టుట గూర్చి దరకాస్తు చేసినారు.సుడిబాక గ్రామం వెంకటాపూర్ మండలం ములుగు జిల్లా నుండి కరెంటు తీగలు తగిలి గాయాలు అయినవి ఆర్థిక సహాయం చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.అల్లి గూడెం గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా నుండి కరెంటు వైర్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.ఐలాపూర్ గ్రామం కన్నాయి గూడెం మండలమ ములుగు జిల్లా నుండి సింగిల్ లైన్ నిధులు మంజూరి చేయ్యు గ్రుచి దరకాస్తు చేసినారు.కొండాపురం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా నుండి గృహ జ్యోతి పథకం క్రింద ఉచిత కరెంటు సదుపాయం కలిపించుట గూర్చి దరకాస్తు చేసినారు.మంగపేట గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా నుండి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.పోచం తండ గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా నుండి నీటి సౌకర్యం కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.గొల్లబుద్దారం గ్రామం భూపాల పల్లి జిల్లా నుండి పెండింగ్ బిల్లులు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు.ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్ సంపత్ రావు, ఏ పి ఓ వసంత రావు, ఆర్డీఓ వెంకటేష్, ఎస్ డి సి ప్రతాప్, డి డి జనార్దన్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ఐటిడిఏ ఎస్ ఓ, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ

- **మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్**




**నర్సంపేట మార్చి 23 (ప్రజా జ్యోతి )** నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయం నందు స్వయం సహాయక సంఘాలకు నర్సంపేట పట్టణ పరిధిలోని 25వ వార్డులోని మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీ రామానంద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో మహిళా సాధికారత,ఆత్మగౌరవానికి ఇందిరమ్మ చీరల పంపిణీ నిదర్శనమని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు.తెలంగాణలో ఆడబిడ్డలకు,చీర, సరే పెట్టడం ఒక సంప్రదాయమని,అందుకే ప్రజా ప్రభుత్వం ఈ పంపిణీకి శ్రీకారం చుట్టిందని అన్నారు.ఇందిరమ్మ చీరలు కేవలం బహుమతి కాదు,మహిళల ఆత్మగౌరవానికి నర్సంపేట పట్టణంలోని ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరను పంపిణీ చేస్తామని తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్,మున్సిపల్ అధికారులు,స్వయం సహాయక సంఘ సభ్యులు,25వ వార్డు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు యూత్,నాయకులు పార్టీ శ్రేణులు,25వ వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమే

- **పులిని చూసి నక్కవాత పెట్టుకున్నట్టు**
- **రైతు భరోసా అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబాటు**
- **మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు**



**ఏటూర్ నాగారం మార్చి 23ప్రజా జ్యోతి** రాష్ట్రంలో రైతుల సంక్షేమంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి కట్టుబాటుతో ముందుకు సాగుతుందని అధికార వర్గాలు స్పష్టం చేశాయి. బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్నవేనని పేర్కొన్నాయి.అసెంబ్లీలో తీసుకున్న నిర్ణయాలు, ప్రభుత్వ చర్యలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. రైతు భరోసా నిధుల విడుదల ప్రక్రియ ఎప్పుడో ప్రారంభమైందని, దీనిని బీఆర్ఎస్ తమ పోరాట ఫలితంగా చూపించడం అసత్య ప్రచారమని తెలిపారు.ప్రభుత్వం ఏర్పడిన కొద్ది కాలంలోనే ఆర్థిక పరిస్థితులను సమీక్షించి, ప్రాధాన్యత క్రమంలో పథకాలను అమలు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం ప్రభుత్వ బాధ్యతగా భావించి చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని, “ఆరు గ్యారెంటీలు”, రైతు రుణమాఫీ, పెన్షన్ల పెంపు వంటి అంశాలు దశల వారీగా అమలు చేయబడతాయని తెలిపారు.రైతుల పేరుతో రాజకీయ లాభాల కోసం బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని ప్రజలు గమనిస్తున్నారని, వాస్తవాలు త్వరలోనే బయటపడతాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నాయి.“రైతు సంక్షేమమే మా లక్ష్యం.. రాజకీయాలు కాదు” అని ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది.అని అన్నారు.

# మానవత్వాన్ని చాటుకుంటున్న కాట్రపల్లి సర్పంచ్

- **రాపాక పద్మా బ్రహ్మచారి**



**రాయపర్తి మార్చి 23 ప్రజాజ్యోతి** ప్రజాసేవే ఊపిరిగా గ్రామ ప్రజల కోసం అనుక్షణం పరితపిస్తూ మానవత్వం చాటుకుంటూ ఆపద అంటే అరక్షణం కూడా ఆగకుండా ప్రజల సమస్య వారి సమస్యగా భావించి ప్రజల గుండెల్లో స్థానం. సంపాదించుకుంటున్నరూ.గత కొన్ని రోజులుగా కాట్రపల్లి గ్రామానికి చెంది న గ్రామ పంచాయతీ సిబ్బంది గాదరి ఉప్పలయ్య అనారోగ్యంతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు ఇట్టి విషయాన్ని తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పూర్తిగా వారు కోలుకునే వరకు వైద్య ఖర్చులు తానే బరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## భగత్ సింగ్ నేటి యువతకు స్ఫూర్తి

- సిపిఎం జిల్లా నాయకుడు సమ్మయ్య



**ఖానాపురం /మార్చి 23(ప్రజా జ్యోతి )** ఖానాపురం మండలం అశోక్ నగర్ లో సోమ వారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి వేడుక నిర్వహించారు. సిపిఎం వరంగల్ జిల్లా నాయకుడు భూక్య సమ్మయ్య తో పాటు నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ.. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం నేటి యువత ఉద్యమించాలన్నారు. స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ దొరలను తన చర్యలతో గడగడలాడించి బ్రిటిష్ పాలకులు దేశాన్ని వదిలి పారిపోవడానికి భగత్ సింగ్ తెగింపు, విరోచిత పోరాటం, రాజగురు సుఖదేవుల ప్రాణ త్యాగం పోరాటానికి అంకురమన్నారు. భగత్ సింగ్ 1907లో జన్మించి 1931 లో మరణించి 24 సంవత్సరాలకే ఉరికొయ్యలను ముద్దాడిన విప్లవ యోధుడని కొని యాడారు. దేశ ప్రజలకు పోరాటం, తెగింపు అంటే ఎలా ఉండాలో ఉద్బోధన చేసిన ఆయన పోరాటపటిమ దేశ యువతరానికి ఆదర్శమన్నారు. ఆనాడు భగత్ సింగ్ కుల మతాలకతీతంగా దేశ ప్రజానీకాన్ని వారికి ఉన్నటువంటి సమస్యలను బ్రిటిష్ కాళ్ళ కింద నలిగిపోతున్న జీవితాలను అతి తక్కువ వయసులో అధ్యయనం చేసి ప్రజల సమస్యల కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహా నాయకుడని కొనియాడారు. ఈ దేశానికి స్వతంత్రం మాత్రమే కాదని దేశ ప్రజలకు సంపూర్ణ స్వతంత్రం కావాలని అందరికీ సమాన హక్కులు ఉండాలని కోరుకున్న వ్యక్తి అన్నారు .నేటి పాలకవర్గాలు ప్రజలను కులాలుగా విడగొట్టి మతాల పేరుతో ప్రజల మధ్యలో వైశమ్యాలను పెంచి వారు పరిపాలించుకోవడం కోసం, శ్రమ చేసి ప్రజలు సంపాదన పోగు చేస్తే ఆ సంపాదన దోపిడీ చేయడానికి రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య అనేక ఘర్షణలు పెడుతూ వారి పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముంజాల సాయిలు, గ్రామ నాయకులు బీరం శ్రీనివాస్, గొట్టం కుమార్, కొత్తపల్లి రాజేందర్, మన్నూరి సుధాకర్, రవీంద్ర చారి, గుజ్జ ఎలంధర్, చింత కింది శోభన్, శ్రీను, నాగభూషణం, పోలి శీను, కుదురుపాక ప్రవీణ్, ఉమేష్, మల్లయ్య, స్టాలిన్ పాల్గొన్నారు.

## గ్రామస్తుల నీటి సమస్య, దాహార్తి తీర్చిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, సిఐ శ్రీనివాస్.

- గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే మంత్రి సీతక్క లక్ష్యం



**ఏటూర్ నాగారం మార్చి 23 ప్రజా జ్యోతి** మండలంలోనీ ఎక్కేల గ్రామస్తుల ఆవేదన ను చూసి తక్షణమే స్వంత ఖర్చులతో బోర్ వేయించిన మంత్రి సీతక్క గ్రామస్తుల కష్టాలు తీర్చిన మంత్రి సీతక్క కు కృతజ్ఞతలు తెలిపారు .గ్రామస్తులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా గుడ్ల దేవేందర్ మాట్లాడుతూ ఎక్కేల గ్రామంలో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిని పరిష్కరించాలని, గ్రామస్తులు ఎన్నాళ్లుగానో ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర మంత్రి, తక్షణమే స్పందించి గ్రామంలో కొత్త బోరు వేయించారు.గతం లో గ్రామస్తులు తాగునీరు, సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు.స్థానిక నాయకులు, గ్రామస్తుల విన్నపం మేరకు మంత్రి తన సొంత ఖర్చులతో బోరు వేయించేలా చర్యలు తీసుకున్నారూ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడ్ల దేవేందర్ సీ ఐ శ్రీనివాస్ పనులను ప్రారంభించారూ .

# ప్రజా సమస్య లకు ప్రాధాన్యం : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 23 ( ప్రజాజ్యోతి)** : ప్రజా సమస్యలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని, వారి సమస్య లని త్వరతగతిన పరిష్కరించి వారికి సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. సోమ వారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 207 వినతులు వచ్చాయి. అందులో కొన్నింటి వివరాలు కొడకండ్ల గ్రామం, మండలానికి చెందిన బంగారు మల్లిఖార్జున్, తనకు ఇంత వరకు ఎలాంటి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయలేదని, ప్రస్తుతం వృధ్యాప్య ఫించన్ తో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ సదరు వ్యక్తి దరఖాస్తు చేసుకున్నారు. చిల్పూరు మండలం, లింగంపల్లిలో నివాసం ఉంటున్న రమేష్, తండ్రి వెంకటయ్య పేరున సర్వే నంబరు 343లో 17 ఎకరాల 33 గుంటల భూమి కలదని, అందులో నుండి 15 ఎకరాల 39 గుంటల భూమిని ఇతరులకు అమ్మడం జరిగిందని, మిగతా భూమిని తమ తల్లిదండ్రుల వారసుడిగా అతని పేరు మీద మార్చి పట్టా ఇప్పించగలరని కోరుతూ విన్నవిస్తూ దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట



గ్రామానికి చెందిన బేతి మాధవి ఆమె భర్త మురళి మృతి చెందారని, తాను నిరుపేదనని, తనకి వితంతు ఫించన్ మంజూరు చేయగలరని కోరుతూ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, వివిధ శాఖల అధికారులు, వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**గణపురం ప్రజాజ్యోతి మార్చి 23** గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన కీర్తిశేషులు మేకల సమ్మయ్య కుటుంబాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. సోమవారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా మృతుడి భార్య నరసమ్మ, కుమారులు రవి, కుమార్లను ఓదార్చి, దశదిన కర్మ కార్యక్రమానికి ఆర్థిక సాయంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. కుటుంబానికి ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్, మాజీ సర్పంచ్ మాదం మమత సుధాకర్, గొల్ల కురుమల పెద్దమనిషి పెంట చిరంజీవి యాదవ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బీనవెన ఓదెలు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదం భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బినవేన సమ్మయ్య, జంగ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోనె సాల్మన్ రాజుకు నామినేటెడ్ చైర్మన్ పదవి ఇవ్వాలి

- భూపాలపల్లి జిల్లా క్రైస్తవ నాయకుల విజ్ఞప్తి



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 23** భూపాలపల్లి జిల్లా ప్రొటెస్టెంట్ క్రిస్టియన్ నాయకుడు కాంగ్రెస్ సీనియర్ నేత గోనె సాల్మన్ రాజు కు నామినేటెడ్ చైర్మన్ పదవి ఇవ్వాలని జిల్లా పాస్టర్స్, క్రైస్తవ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం భూపాలపల్లి జిల్లాలో జిల్లా పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు బలుగూరి సంపత్ రావు నివాసంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గోనె సాల్మన్ రాజు గత 38 సంవత్సరాలుగా క్రైస్తవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ, రాష్ట్రంలోని 33 జిల్లాల్లో సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రొటెస్టెంట్ క్రైస్తవ సమాజానికి ఆయన చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం తగిన గౌరవం ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి, ప్రొటెస్టెంట్ క్రైస్తవులకు ప్రభుత్వంలో సముచిత ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో పాస్టర్ ప్రభాకర్, పాస్టర్ సముద్రాల బాబురావు, పాస్టర్ భాస్కర్, పాస్టర్ రత్నం, పాస్టర్ కే రాజయ్య జిల్లా క్రైస్తవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

- సర్పంచ్ కంది శ్వేత రెడ్డి, కృష్ణచైతన్య రెడ్డి.



**చెన్నారావుపేట మార్చి 23 (ప్రజా జ్యోతి )** ముఖ్యమంత్రి సహాయనిధి సిఎంఆర్ఎఫ్ నిరుపేద ప్రజలకు ఒక వరమని చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత రెడ్డి, కృష్ణచైతన్య రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం 'ప్రజా పాలన'లో భాగంగా పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అత్యధికంగా నిధులు మంజూరు చేస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తోందని కొనియాడారు.స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు, ఉప సర్పంచ్ దొంతి శ్రీను మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేశారు. కోరె కార్తీక్ కి రూ. 1,00,000/– రూపాయలు,ముదురు కోళ్ల రజిత కి రూ. 23,000/– వేలు, తాల్లపెల్లి నర్సయ్య గౌడ్ కి రూ. 16,000/– వేలు మొత్తం రూ. 1,39,000 విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందిస్తూ, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నిరుపేదలకు మెరుగైన వైద్యం, ఆర్థిక భరోసా అందుతోందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుండే కుమారస్వామి, మెంతుల రమేష్, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు లక్క రాజు, మాచర్ల ఎల్లా గౌడ్, ఈసంపెల్లి ఐలయ్య, కొమ్ముల పూలమ్మ, ఎడ్ల రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు



**చిట్యాల (ప్రజాజ్యోతి )మర్చి 23** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడి లో భాగంగా రాత్రి సమయంల లో బిజెపి కార్యకర్తలు అరెస్టు చేయడం హెయమైనా చర్యని మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు . అరెస్ట్ అయిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలపురం సర్పంచ్ గొర్రె శేషి కుమార్ సురేష్ శ్రీనివాస్ సదా సదానందం ప్రభాకర్ ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## జాతీయ బహుభాషా కవి సమ్మేళ నంలో సత్కారం పొందిన కవి మాన్యపు భుజేందర్




పాలకుర్తి మార్చి23 / ప్రజా జ్యోతి /తెలంగాణ ప్రభుత్వం– భాషా సాంస్కృతిక శాఖ వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో హనుమకొండ లోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో ప్రపంచ కవితా దినోత్స వాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ బహు భాష కవి సమ్మేళనంలో మండలంలోని బమ్మెర గ్రామ కవి కళాకారుడు పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు మాన్యపు భుజేందర్ నిజాన్ని నిర్భయంగా చెప్పేదే కవిత అనే శీర్షిక కవితా గానం తో ఆదివారం హనుమకొండ ఏసీపీ విజయ్ కుమార్ చేతుల మీదుగా సన్మానం సత్కారం పొందిన కవిభుజేందర్. ఈ కార్య క్రమంలో వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ ఫౌండర్ అండ్ చైర్మన్ మహమ్మద్ సిరాజోద్దీన్, వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆచార్య వెలిదండి రవికుమార్, బీటవరం శ్రీమన్నారాయణ, అన్వర్, పోతన చారి,వివిధ రాష్ట్రాలకు చెందిన కవులు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

## రేగుల అంగన్వాడీ కేంద్రాలకు అవసర పరికరాలు పంపిణీ




కొడకండ్ల, మార్చి 23 (ప్రజాజ్యోతి): మండలంలోని రేగుల గ్రామం లోని 1, 2 వ అంగన్వాడీ కేంద్రాలకు ఎస్బిఐ, పాన్ ఇండియా సిఎస్ఆర్ కార్యక్రమంలో తెలంగాణ ఎస్బిఐ ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు, బోధన పరికరాలను సోమవారం అందచేసారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ పేరం సరళ, సర్పంచ్ కొంరయ్య, పాలకుర్తి ఎస్బిఐ మేనేజర్ బద్రు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముందస్తు గణపురం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావు అరెస్ట్



గణపురం ప్రజాజ్యోతి మార్చి 23 గణపురం మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ఊర నవీన్ రావు మాట్లాడుతూ 2023 లో తెలంగాణ రాష్ట్రము లో అధికారం లోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ లకు చట్ట బద్ధత కల్పిస్తాం అని నమ్మబలికి అధికారం లోకి వచ్చాక 6 గ్యారెంటీ లను అమలు చేయడం లేదు అని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వగా ఈ కార్యక్రమం కి వెళ్లకుండా ఈ ప్రభుత్వం ముందస్తు అరెస్ట్ లు చేయిస్తుంది బీజేపీ ఆధ్వర్యంలో ముందు ముందు ఇంకా ప్రజా సమస్య లపై 6 గ్యారెంటీ లను అమలు చేసే వరకు అలుపెరుగని పోరాటం చేస్తాం ఈ ముందుస్తూ అరెస్ట్ లతో బీజేపీ ని బయపెట్టలేరు అని అన్నారు

## భాజపా నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం




పాలకుర్తి మార్చి23 / ప్రజా జ్యోతి / కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో భాజపా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర రావు ఆదేశాల మేరకు అసెంబ్లీ ముట్టడి కార్య క్రమానికి పోకుండా సోమ వారం పోలీసు అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభు త్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీలను నెరవేర్చాలని ప్రజల పక్షాన కొట్లాడడానికి భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ ముట్టడి కార్యక్ర మాన్ని తీసుకుంటే పార్టీ నాయకులను కార్యకర్తలను అరెస్టు చేయడం అప్రజా స్వామికంని, కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో గద్దెనెక్కడం జరిగిందని ప్రజలను మోసం చేస్తున్నారని ఆరు గ్యారెంటీ లు ఇప్పటికైనా అమలు చేయాలని లేనియెడల నిరసన కార్యక్రమాలు తీసుకుంటామని నాయకులు ఎప్పుడూ కూడా అరెస్టులకు భయపడరని అవసరమైతే జైలుకు వెళ్లిన సరే 6 గ్యారంటీలు ప్రభుత్వాన్ని ప్రజలకు చేరేవరకు కొట్లాడుతామని అన్నారు రైతు భరోసా పేరు మీద రైతులను నమ్మించి నట్టేట ముంచారని రైతులు కనీసం యూరియా లేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని అన్నారు.అరెస్టు అయిన వారు రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, జిల్లా నాయకులు శ్రీకాంత్ ,మండల నాయకులు ఇలబెల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 32వ డివిజన్లో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి



వరంగల్ సిటీ, మార్చి 23(ప్రజాజ్యోతి): అమరజీవి భగత్ సింగ్ 95వ వర్ధంతిని భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 32వ డివిజన్ లో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి హాజరై మాట్లాడుతూ ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచి స్వాతంత్ర భావాలను రేకెత్తించిన గొప్ప మహనీయుడు భగత్ సింగ్ అని అన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్! విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. మతాతీత రాజకీయాలకు దూరంగా భారతదేశం పురోగతి సాధించాలి అని కలలు కని, తన ప్రాణాన్ని తృణప్రాయంగా సమర్పించిన భగత్ సింగ్ కల నేటికీ కల గానే మిగిలింది. సామాజిక పురోగతి ఏ కొందరి ప్రతిష్టలపై కాక ప్రజాస్వామ్య ప్రగతిపై ఆధారపడి ఉంటుంది. సామాజిక, రాజకీయ, వ్యక్తిగత జీవితంలో సమ ప్రాధాన్యత కల్పించడం ద్వారానే విశ్వజనీన సహోదరత్వం సాధ్యమవుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సందీప్, నాయకులు ఆడెపు బిక్షపతి, సామల సుధాకర్, బొంబాల అంబేద్కర్, బత్తుల కుమార్, పత్తిపాక రాజేందర్,యెగ్గని మల్లికార్జున్, చిలువేరు రవీందర్, పరదేశి రాజేష్, కొండా రాజు, కొండా సూరి, నీలం వినీత్, బుధరపు హరి, వెల్డి శివమూర్తి , పల్లం హరిష్, యుగేందర్, మారపాక శ్రీను, బ్రహ్మం, సామల సత్యం, ప్రభు సాగర్, ప్రతాప్, డాక్టర్ రాజమొగిళి, పెట్టెం మొగిలి, రాజమణి,మండల గౌరమ్మ, సరస్వతి, రాధికా, స్వప్న, పద్మ, కార్యకర్తలు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## మరో భాసరగా బొమ్మెర పోతన మందిరంలో అక్షరాభ్యాసం

- టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్



పాలకుర్తి మార్చి 23 / ప్రజా జ్యోతి / మండలంలోని బొమ్మెర గ్రామ పోతన గుడి అభివృద్ధి పనులు నిలిపిన కాంగ్రెస్ పార్టీ, చిత్తశుద్ధితో పనిచేయాలని సోమవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసునూరి నవీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో పది కోట్లతో బమ్మెర స్మృతి వనం, ఆలయం, ఆడిటోరియాన్ని అభివృద్ధి పరిచరని, బమ్మెర,పాలకుర్తి, వల్మీడి లను టూరిజం హబ్ గా మార్చిన దయాకర్ రావుని తెలిపారు.మూడు సంవత్సరా లలో కాంగ్రెస్ ప్రభుత్వం బమ్మెర పోతన అభివృద్ధి పనులకు తట్టెడు మట్టి పోయాలేదన్నారు.పాలకులు స్పందించి వెంటనే పోతన స్మృతి వనాన్ని, ఆలయ, ఆడి టోరియం పనులను పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నల్లా నాగిరెడ్డి, బొబ్బల అశోక్ రెడ్డి, సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న, ధార శంకరయ్య,బిఆర్ఎస్ నాయకులుకారుపోతుల వేణు జోగు గోపి,మాచర్ల ఎల్లయ్య, సర్పంచ్ లు పోషాల వెంకన్న, గద్దం కిరణ్ గాదెపాక కిరణ్ కదారి పాపారావు, పుస్కూరి కళింగ రావు, బత్తిని మదన్ మోహన్,వార్డు సభ్యులు కమ్మగాని సుధాకర్,దాసరి మధు,ఎన్నకుశ యాకయ్య, జంపాల రాజు,ఎకావత్ సురేష్ నాయక్,కృష్ణమూర్తి ఎండి రాజు మహమ్మద్, గూడ దామోదర్,కత్తి సైదులు దండెబోయిన నాగమల్లు చీనూరి సోమయ్య వంగాల గణేష్,మారేపల్లి యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## లోక అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి : ఎస్సై. ఎం సురేష్



ప్రజాజ్యోతి –మొగుళ్లపల్లి (మార్చి 23) ఈ నెల 23 నుండి 28 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేషనల్ లోక అదాలత్ ను మండల పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై ఎం. సురేష్ తెలిపారు. లోక అదాలత్ ద్వారా చిన్నపాటి సివిల్, క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ చలాన్లు, బ్యాంకు రుణాలు, చెక్ బౌన్స్ కేసులు వంటి వివాదాలను తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పరస్పర అంగీకారంతో పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టుల చుట్టూ తిరగకుండా, సులభంగా సమస్యలకు పరిష్కారం పొందడానికి ఇది మంచి అవకాశమని పెండింగ్ లో ఉన్న కేసులు, వివాదాలు ఉన్నవారు లోక అదాలత్ లో పాల్గొని, శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం ద్వారా సమయం, డబ్బు ఆదా చేసుకోవచ్చని ఎస్సై తెలిపారు. అలాగే, లోక అదాలత్ కు సంబంధించిన వివరాల కోసం మొగుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని కోరారు.

## బైక్ ఢీకొని వృద్ధురాలికి గాయాలు



చెన్నారావుపేట మార్చి 23 (ప్రజా జ్యోతి) చెన్నారావుపేట మండల కేంద్రంలోని నెంబర్ వన్ కాలనీలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తగూడెం జిల్లా కామారం (పాకాల) గ్రామానికి చెందిన జన్ను సూరమ్మ (55) చెన్నారావుపేటలోని నెంబర్ వన్ కాలనీలో ఉంటున్న తన కుమార్తె ఇంటికి వచ్చింది.సోమవారం కుమార్తెకు చెందిన పొలం పనులకు వెళ్లి, తిరిగి తిమ్మరంపహాడ్ రోడ్డు మార్గంలో నెంబర్ వన్ కాలనీకి నడుచుకుంటూ వస్తుండగా.. నెక్కొండ నుండి నర్సంపేట వైపు వెళ్తున్న ఓ బైక్ ఆమెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సూరమ్మ కింద పడిపోవడంతో ఆమె తలకు గాయమైంది. ప్రమాద విషయాన్ని గమనించిన కానిస్టేబుల్ యాకన్న, సురేష్ వెంటనే స్పందించి, 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. అనంతరం బాధితురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు.



**నర్సంపేట మార్చి 23 (ప్రజా జ్యోతి)** నర్సంపేట భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు.భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ,దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన వీరులు వారన్నారు. జలియన్ వాలీబాగ్ దురంతంతో ప్రభావితమైన ఆయన జీవితం. స్వాతంత్ర్యం కోసం పార్లమెంటు పై పొగబాంబు లతో దాడి చేసి బ్రిటీష్ వాడిని భయపెట్టాడన్నారు.తన సిద్ధాంతాలను కోర్టు నుంచి ప్రజలకు చేరవేసేందుకు ఉపయోగించుకున్నారు. మతోన్మాదం ఈ దేశానికి చాలా ప్రమాదకరమైనదని నాడే ఆయన చెప్పారన్నారు ,ఈ మతోన్మాద ఆలోచనలు తిప్పి కొట్టాలని అన్నారు. భగత్ సింగ్ ఉరిశిక్ష సమయంలో నూ భయపడలేదని నేను పోతే నాలాంటి భగత్ సింగ్ లు వేలాది మంది పుడతారు. ఈ దేశాన్ని బ్రిటిష్ వాడి దాస్య సృంఖలాల్లో నుంచి కాపాడుకుంటారని చెప్పారన్నారు.ఈ దేశంలో కుల ,మత ,పేధ ,ధనిక తారతమ్యాలు లేకుండా బ్రతకాలంటే సోషలిజమే మార్గమని చెప్పారన్నారు. ఆయన ఆశయ స్ఫూర్తి ని ముందుకు తీసుకెళ్తూ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు.బీజేపీ,మోడీ నిజమైన దేశభక్తులైతే భగత్ సింగ్ కి భారతరత్న ఎందుకు ప్రకటించారు.భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు, యువత పోరాడాలనీ ఆయన పిలునిచ్చారు, ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, సీపీఎం పట్టణ కార్యదర్శి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతీ విజయ, బిట్ర స్వప్న ఉదయగిరి నాగమణి, లక్క రాజు, హన్మకొండ సంజీవ, విలియం కెరీ, శివ, నర్సింహ రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి పంతకని సమ్మయ్యను సన్మానించిన కాటారం సబ్ డివిజన్ ఎమ్ సి పి ఎఫ్ కమిటీ





**మహాముత్తారం,మార్చి 23. ప్రజాజ్యోతి** ఇటీవలే నూతనంగా ఎన్నికైన కాటారం సబ్ డివిజన్ ఎమ్ సి పి ఎఫ్ కమిటీ సోమవారం కాటారం మాజీ ఎంపిపి పంతకని సమ్మయ్యను మర్యాద పూర్వకంగా కలిసి శాలుతాతో సన్మానించారు.అనంతరం ఇటీవలే నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు . డివిజన్ సేవకులు ఎదుర్కొంటున్న సమస్యలు మాజీ ఎంపిపి సమ్మయ్యతో నూతన కమిటీ చర్చించగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చా రు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు అబ్రహం ఉపాధ్యక్షుడు శామ్యూల్ ప్రధాన కార్యదర్శి కృపాకర్ కార్యదర్శి చందు కోశాధికారి ఏకు సతీష్ కుమా ర్ కార్యవర్గ సభ్యులు రాజు నాయక్ జాన్ సోషల్ మీడియా ఇన్చార్జి సురేష్ లు పాల్గొన్నారు.

# వర్ధన్నపేటలో బడ్జెట్‌పై రాజకీయ వేడెక్కిన వాదోపవాదాలు

- బడ్జెట్ పై బిఆర్ఎస్ నాయకుల విమర్శలు హాస్యాస్పదం.
- కాంగ్రెస్ నాయకులు



**వర్ధన్నపేట, మార్చి 23, ప్రజా జ్యోతి.** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పై అబద్ధ ప్రచారం చేస్తే సహించబోమని ముక్తకంఠంతో హెచ్చరించారు.ఆదివారం వర్ధన్నపేటలో జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ, బీఆర్ఎస్ నాయకులు బడ్జెట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు అనుకూలంగా, న్యాయంగా ఉందని తెలిపారు.ఎమ్మెల్యే కే. ఆర్. నాగరాజు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తూ వంద పడకల ఆసుపత్రి, ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఆర్డీవో కార్యాలయం, ఓపెన్ జిమ్, సబ్ జైల్ వంటి అనేక అభివృద్ధి పనులు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు పారదర్శకంగా అమలు చేశారని చెప్పారు.వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే నాగరాజు కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమవుతున్నారని అన్నారు. వర్ధన్నపేట ప్రజలు కూడా ఆయన మళ్లీ ఎమ్మెల్యేగా కొనసాగాలని కోరుకుంటున్నారని తెలిపారు.
పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల భారాన్ని అధిగమిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. రెండు సంవత్సరాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం 70 శాతం హామీలు అమలు చేసిందని తెలిపారు.
కాంగ్రెస్ నాయకుడు మన్నెపు బాబురావు మాట్లాడుతూ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వలేదని ఆరోపించారు. అలాంటి పార్టీకి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు.
మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అప్సర్ మాట్లాడుతూ, కాంట్రాక్టులు, కబ్జాలు బీఆర్ఎస్ నాయకులకు అలవాటైందని విమర్శించారు. ప్రజలు వాటిని గమనించి గత ఎన్నికల్లో తగిన తీర్పు ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నేతావత్ శిబారాణి రాజేందర్, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, తిరుపల్లి వాణి కుమార్ స్వామి, దేవేందర్, కమిలి కీమా నాయక్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మరుపట్ల సాయి, సమ్మెట సుధీర్, ఎండి అన్వర్, మొహమ్మద్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరిస్తూ, ఇకపై తమ పార్టీపై లేదా ఎమ్మెల్యే నాగరాజుపై తప్పుడు ప్రచారం చేస్తే కఠినంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## ఎస్ఐ శ్రీనివాసును సన్మానించిన కాటారం సబ్ డివిజన్ ఎమ్ సి పి ఎఫ్ కమిటీ



**మహాముత్తారం,మార్చి 23. ప్రజాజ్యోతి** ఇటీవలే నూతనంగా ఎన్నికైన కాటారం సబ్ డివిజన్ ఎమ్ సి పి ఎఫ్ కమిటీ కాటారం ఎస్ఐ శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు .ఈసందర్భంగా కాటారం సబ్ డివిజన్ సేవకులు చర్చిల దగ్గర ఎదుర్కుంటున్న సమస్యలు గురించి ప్రస్తావించగా అందరూ శాంతియుతంగా ఉండాలని ఏమైనా సమస్యలు వుంటే తమను సంప్రదించాలని పాస్టర్లకు పోలీస్ శాఖ సహకరిస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో అధ్యక్షుడు అబ్రహం ఉపాధ్యక్షుడు శామ్యూల్ ప్రధాన కార్యదర్శి కృపాకర్ కార్యదర్శి చందు కోశాధికారి ఏకు సతీష్ కుమార్ కార్యవర్గ సభ్యులు రాజు నాయక్ జాన్ జక్కయ్య సోషల్ మీడియా ఇన్చార్జి సురేష్ లు పాల్గొన్నారు.

## అలంకనిపేట అంగన్ వాడీకి ఎస్ బీఐ 'సీఎస్ ఆర్' చేయూత




**నెక్కొండ మార్చి 23 (ప్రజా జ్యోతి)** మండలంలోని అలంకనిపేట అంగన్ వాడీ కేంద్రం అభివృద్ధికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నెక్కొండ శాఖాధికారి ఐలయ్య చొరవతో అండగా నిలిచింది. ఎస్ బీఐ హైదరాబాద్ సర్కిల్ సామాజిక బాధ్యత (సీఎస్ ఆర్) కార్యక్రమంలో భాగంగా, మిత్ర హోలిస్టిక్ హెల్త్ సొసైటీ సహకారంతో సోమవారం అంగన్ వాడీ కేంద్రానికి ఆధునిక బోధనా పరికరాలు, క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. చిన్నారులకు డిజిటల్ విద్యను అందించేందుకు క్యూ ఎల్ ఈడీ టీవీతో పాటు, స్వచ్ఛమైన నీటి కోసం స్టీల్ వాటర్ ఫిల్టర్, శారీరక దృఢత్వానికి బాస్కెట్ బాల్ కిట్లు, ఆట వస్తువులు మరియు స్టేషనరీని అందజేశారు. ఈ సందర్భంగా శాఖాధికారి ఐలయ్య మరియు గ్రామ సర్పంచ్ నిరోషా శ్రావణ్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామీణ చిన్నారులకు నాణ్యమైన వసతులు కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. పిల్లల ఉన్నత చదువుల కోసం తల్లిదండ్రులు బ్యాంకింగ్ పొదుపు పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఐసీడీఎస్ అధికారులు సుమతి, సీత పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మిత్ర సొసైటీ చైర్మన్ లక్ష్మీరెడ్డి, అంగన్ వాడీ టీచర్లు కనకవ్వ, వనజ, సమన్వయకర్త రాజేశ్వరి మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## దినకర్మలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**మహాముత్తారం,మార్చి 23. ప్రజాజ్యోతి** మండలంలోని పోలారం గ్రామానికి చెందిన కాల్వపల్లి పోచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం ఆమె దినకర్మలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యలను పరామర్శించి 25 కిలోల బియ్యం బస్తాను అందజేశారు.ఈకార్యక్రమంలో వార్డు మెంబర్లు ఏనుగు మౌనిక రాజేందర్, వేల్పుల రాజేశ్వరి సంతోష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గాదె రవీందర్, గ్రామ యూ త్ అధ్యక్షుడు పిట్టల బాపు, నాయకులు బొడ్డు మహేష్, బోడ సదయ్య, కాల్వపల్లి లింగయ్య, బీసుల ఎర్రయ్య, బోద్ధ మదనయ్య, కాల్వపల్లి రజనీకాంత్, వేల్పుల శంకర్, పిట్టల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## నిధులొచ్చినా అందని బిల్లులు

- మాజీ సర్పంచుల ఆవేదన,ఎంపీడీవోకు వినతి..
వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్

**నెక్కొండ, మార్చి 23: (ప్రజా జ్యోతి )** గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు 2019 నుండి 2024 వరకు అహర్నిశలు కష్టపడి, అప్పులు తెచ్చి మరీ పనులు పూర్తి చేసిన మాజీ సర్పంచులు ప్రస్తుతం బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై సోమవారం నెక్కొండ ఇంచార్జీ ఎంపీడీవో దయాకర్ కు మాజీ సర్పంచులు వినతిపత్రం అందజేశారు. 2023–24 సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ బిల్లుల నిధులు ఎస్టీవోలో జమ అయినప్పటికీ, తమకు చెల్లించకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనుల కోసం చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోయి ఆర్థికంగా చితికిపోతున్నామని, తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులకు మద్దతుగా నెక్కొండ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సంగని సూరయ్య, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు కారంగుల సురేష్ పాల్గొని మాట్లాడారు. మాజీ సర్పంచులు మాదాసు రవి, బోంపెల్లి రాజేశ్వరరావు, స్వరూప రవి, మాలోతు పూర్ణ, శ్రీలత ప్రసాద్, సురేందర్, ప్రభాకర్, కుమార్, మోహన్ రావు, వెంకన్న, అరవింద్, బాలాజీ , ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## మైనర్ డ్రైవింగ్‌పై చిట్యాల పోలీసుల ఉక్కుపాదం



**చిట్యాల( ప్రజా జ్యోతి )మార్చి 23**,రోడ్డు భద్రతా నిబంధనల పట్ల అవగాహన కల్పించే "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా చిట్యాల ఎస్.ఐ. పోచంపల్లి సతీష్ మైనర్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న 11 మంది మైనర్లను గుర్తించి, వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవగాహన లేని వయసులో వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలు చిన్నారులకే కాకుండా, తోటి ప్రయాణికులకు కూడా ముప్పు కలిగిస్తాయని హెచ్చరించారు.చట్టపరమైన చర్యలు ఇకపై ఎవరైనా మైనర్లకు వాహనాలు ఇస్తే, వాహన యజమానులపై వారి తల్లిదండ్రులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ 2 హేమ లత, ఎ ఎస్ ఐ సమ్మీ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్స్ చంద్ర మౌళి రామకృష్ణ, కానిస్టేబుల్స్ రంజిత్ లాల్ సింగ్ లు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల అరెస్టు

- **నాయకుల అరెస్టులపై తడుక వినయ్ ఆగ్రహం**



**నల్లబెల్లి ,మార్చి 23 (ప్రజా జ్యోతి ):** మండల బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్యంపై దాడి అని ఆయన విమర్శించారు. తెలంగాణలో రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలన వంచన, దగా, నమ్మకద్రోహానికి ఉదాహరణగా మారిందని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు కాకుండా భారమయ్యాయని, మహిళలను అబద్ధాలతో మోసగించారని పేర్కొన్నారు. యువత భవిష్యత్తు అస్పష్టంగా మారిందని, ఉద్యోగులు–పెన్షనర్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 వాగ్దానాల్లో ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. 100 రోజుల్లో స్వర్గం చూపిస్తామని చెప్పి అవినీతి, అరాచకం, కమీషన్ల పాలన నడిపిస్తున్నారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై బీజేపీ రాజీపడకుండా పోరాడుతుందని తెలిపారు. ముందస్తు అరెస్టుల్లో రంగాపురం సర్పంచ్ మాధురి రాజు, రుద్రగూడెం ఉపసర్పంచ్ నాగరాజు, నాయకులు వల్లే పర్వాతలు, మురికి మనోహర్, పెరుమాండ్ల కోటి, తిమ్మాపురం శివ, కొండ్లె రమేష్, రాపర్తి అనిల్, ములుక రాజేష్, మార్తా నరేందర్ ఉన్నారని తెలిపారు.

## కాటారం సబ్ డివిజన్ ఎమ్ సి పి ఎఫ్ కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన సీఐ నాగార్జున రావు



**మ హాముత్తార ం, మార్చి 23. ప్రజాజ్యోతి** ఇటీవలే నూతనంగా ఎన్నికైన కాటారం సబ్ డివిజన్ ఎమ్ సి పి ఎఫ్ కమిటీ కాటారం సీఐ నాగార్జున రావును మర్యాద పూర్వకంగా కలిశారు.ఇటీవలే నూతనంగా ఎన్నికైన కాటారం సబ్ డివిజన్ ఎమ్ సి పి ఎఫ్ కమిటీకి సీఐ నాగార్జున రావు శుభాకాంక్షలు తెలిపారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని సేవకులు గ్రామాలలో ఎదుర్కుంటున్న సమస్యలు గురించి ప్రస్తావించగా అందరూ శాంతియుతంగా ఉండాలని ఏమైనా సమస్యలు వుంటే తమను సంప్రదించాలని పాస్టర్లకు పోలీస్ శాఖ సహకరిస్తుందని ఈ సందర్భంగా సీఐ నాగార్జున రావు తెలిపారు.ఈకార్యక్రమంలో అధ్యక్షుడు అబ్రహం ఉపాధ్యక్షుడు శామ్యూల్ ప్రధాన కార్యదర్శి కృపాకర్ కార్యదర్శి చందు కోశాధికారి ఏకు సతీష్ కుమార్ కార్యవర్గ సభ్యులు రాజు నాయక్ జాన్ జక్కయ్య సోషల్ మీడియా ఇన్చార్జి సురేష్‌లు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలు కొనసాగిద్దాం




**నల్లబెల్లి, మార్చి 23 (ప్రజా జ్యోతి):** దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసిన మహనీయులు అమర వీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 95వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో సిపిఐ మండల నాయకులు చింతకింది కుమారస్వామి నేతృత్వంలో ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్రం–సమానత్వం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల ఆశయాలను నేటి పాలకులు ద్రోహంగా మలుస్తున్నారని ఆయన విమర్శించారు. పరోక్ష సామ్రాజ్యవాదం దేశ వనరులను దోచుకుంటూ ప్రజలను మరింతగా అణచివేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతరం దేశ రక్షణ–సామాజిక న్యాయం సాధన కోసం ఏకతాటిపైకి రావాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. ప్రజా వనరులు ప్రజలకే చేరేలా ఉద్యమాలు, పోరాటాలు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమర వీరుల ఆశయాలను కొనసాగించే సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

## పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం.




**నల్లబెల్లి, మార్చి 23 (ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనిగరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందిని గ్రామ సర్పంచ్ ఊటుకూరి అశోక్ ప్రత్యేకంగా సన్మానించారు. వార్డు సభ్యులు మరియు గ్రామ పెద్దలు కూడా పాల్గొని శాలువాలు కప్పి సిబ్బంది సేవలను అభినందించారు. గ్రామం శుభ్రత కోసం నిరంతరం శ్రమించే సిబ్బంది కృషి అమూల్యమని అశోక్ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. గ్రామస్థులు కూడా ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, శానిటేషన్ సిబ్బందికి ఇలాంటి గుర్తింపు మరింత ఉత్తేజం ఇస్తుందని అభిప్రాయపడ్డారు.

## పేకాట పై పోలీసుల దాడి

**చిట్యాల( ప్రజా జ్యోతి) మార్చి23**, మండలంలోని నైన్ పాక గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ పి సతీష్ తన సిబ్బందితో కలిసి ఆరుగురు వ్యక్తులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. 21వేలు నగదుతో పాటు 52 పేక ముక్కలను స్వాధీన పరుచుకొని కేసులు నమోదు చేశారు

## గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- **నగరంపల్లి సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ**



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 23** గణపురం మండలం నగరంపల్లి గ్రామ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ కొడారి హైమావతి ధనుంజయ అన్నారు. సోమవారం నగరంపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి చందా నాగమణి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గం గ్రామ అభివృద్ధి పై చర్చించారు. గ్రామ సమస్యలను సర్పంచ్ పంచాయతీ కార్యదర్శుల దృష్టికి తీసుకెళ్లారు. వేసవిలో గ్రామంలో ప్రధానంగా త్రాగు నీరు, రహదారులు, విద్యుత్, సమస్యలు తాత కుండా చూడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాంసాని శ్రీకాంత్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ముగిసిన క్రికెట్ క్రీడలు

- **విన్నర్ గా మేనేజ్మెంట్ జట్టు**






**గణపురం ప్రజాజ్యోతి మర్చి 23** గణపురం మండల కేంద్రంలో ఉగాది ,రంజాన్ పండుగ సందర్భంగా గ్రామ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించగా టోర్నమెంట్ లో విజేతగా నిలిచిన మానేజ్మెంట్ టీం కు ట్రోఫీ తో పాటు రూ.10వేలను భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహ రావు సోమవారం అందజేశారు. రన్నరప్ గా నిలిచిన నాగవీధి టీం కు ట్రోఫీ ని మాజీ ఎంపీటీసీ షమ పాషా ప్రైజ్ మనీ ని బోగిరి రమేష్ వారి నాన్న గారి జ్ఞాపకర్థం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెండు జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎస్సీ రుణాల గడువు పెంచాలి

- **పోస్ట్ ఆఫీస్ ద్వారా వినతి పత్రం**



**నల్లబెల్లి, మార్చి 23 (ప్రజా జ్యోతి):** ఎస్సీ రుణాల గడువు పెంచాలని కోరుతూ నల్లబెల్లి సబ్ పోస్ట్ కార్యాలయం ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కు విజ్ఞాపన పత్రం పంపించారు. ఈ సందర్భంగా దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఈనెల 24 చివరి తేదీగా నిర్ణయించడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలు మండల కార్యాలయాల్లో సమయానికి అందకపోవడంతో దరఖాస్తుల సమర్పణలో ఆలస్యం జరుగుతోందని, అందువల్ల గడువును పొడిగించి నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్ ప్రకటించిన యూనివర్సిటీల అభివృద్ధికి కూడా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పరికి రత్నం, బిక్షపతి, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## పర్వతగిరిలో ఎక్సైజ్ దాడులు.. ఇద్దరిపై కేసులు నమోదు



**పర్వతగిరి, మార్చి 23 (ప్రజా జ్యోతి):**మండల పరిధిలోని దేవి లాల్ తండా, చింతనెక్కొండ గ్రామాలలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమ మద్యం కార్యకలాపాలపై నిఘా ఉంచిన అధికారులు, అనుమానితుల ఇళ్ల వద్ద తనిఖీలు చేపట్టారు. దాడుల సమయంలో నిషేధిత మద్యం నిల్వలు, అక్రమంగా తయారు చేస్తున్న సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనలో సంబంధిత ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. ఈ అక్రమ మద్యం విక్రయాలు, తయారీపై ఎటువంటి రాజీ లేకుండా చర్యలు కొనసాగుతాయని, ఇలాంటి కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని ఎక్సైజ్ అధికారులు కోరారు.

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ బలరాం నాయక్‌కు సర్పంచ్ విజ్ఞప్తి

- చెన్నారావుపేట అభివృద్ధికి సహకరించండి.
- గ్రామ సమస్యలపై సుదీర్ఘ చర్చ.. సానుకూల స్పందన.



**చెన్నారావు పేట మార్చి 23 (ప్రజా జ్యోతి )**చెన్నారావు పేట మేజర్ గ్రామ పంచాయతీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కంది శ్వేత రెడ్డి, మరియు కంది కృష్ణ చైతన్య రెడ్డి కోరారు. సోమవారం ఆమె నర్సంపేటలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ బలరాం నాయక్లను మర్యాదపూర్వకంగా కలిసి గ్రామాభివృద్ధిపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలో ప్రధానంగా ఉన్న మౌలిక వసతుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా మరియు పారిశుధ్య నిర్వహణకు సంబంధించి ప్రత్యేక నిధులు కేటాయించాలని విన్నవించారు.గ్రామ సమస్యల పట్ల ఎమ్మెల్యే, ఎంపీలు సానుకూలంగా స్పందించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామని, చెన్నారావుపేట అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సేవా ప్రస్థానానికి 81 వసంతాలు

- విద్యా, వైద్య రంగాల వెలుగుల దిక్సూచి నెక్కొండ 'లూకా' దేవాలయం!
- 82వ ఏట అడుగుపెట్టిన చారిత్రక క్షేత్రం: చర్చి రక్షణకు ప్రజాప్రతినిధుల ఐక్య నినాదం!





**నెక్కొండ మార్చ్ 23 (ప్రజా జ్యోతి )** నెక్కొండ నేల మీద ఆధ్యాత్మికతతో పాటు విద్యా, వైద్య రంగాల్లో చెరగని ముద్ర వేసిన చారిత్రక పరిశుద్ధ లూకా దేవాలయం 81 వసంతాల అద్భుత ప్రయాణాన్ని పూర్తి చేసుకుని ఆదివారం ఘనంగా 82వ ఏట అడుగుపెట్టింది. 1933లో రేవా జేపీ ఆరోను కృషితో చిన్న మిషన్‌గా ప్రారంభమై, 1945 మార్చి 22న అప్పటి కలెక్టర్ అమీర్ అలీ ఖాన్, ఆర్చి బిషప్ గ్లాడ్ స్టన్‌లచే ఆవిష్కరించబడిన ఈ పవిత్ర క్షేత్రం, నేడు 5.29 ఎకరాల సువిశాల ప్రాంగణంలో వేలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ సామాజిక దిక్సూచిగా విరాజిల్లుతోంది. ఈ వార్షికోత్సవ వేడుకల్లో పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ వంటి ప్రజాప్రతినిధులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలపడమే కాకుండా, దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ చర్చి స్థలాన్ని రక్షించి భవిష్యత్తులోనూ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వరంగల్ గ్రూప్ చైర్మన్ రేవా డాక్టర్ ప్రవీణ్, సెక్రెటరీ ఆరోను, ఇతర గురువులు, కమిటీ సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో హాజరైన పూర్వ విద్యార్థుల జ్ఞాపకాలతో, కులమతాలకు అతీతంగా ఈ సేవా కేంద్రం సమాజానికి నిరంతరం మార్గదర్శకంగా ఉండాలని ఆకాంక్షిస్తూ వేడుకలు అత్యంత ఘనంగా ముగిశాయి.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

- మండల పంచాయతీ అధికారి.....పసర గొండ రవి



**నల్లబెల్లి మార్చి 23 (ప్రజా జ్యోతి) :** మండలంలోని కొండాయల్ పల్లి గ్రామంలో తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ క్షేత్ర పర్యటన ప్రోగ్రాంలో భాగంగా ఘన వ్యర్థాల వేరు చేయు విధానంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు గ్రామంలో ఉన్న ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని సందర్శించారు. తడి ,పొడి చెత్త వేరు చేయడం కంపోస్టు ఎరువు తయారీ విధానాన్ని, టి. ఎన్. జి. సి కోఆర్డినేటర్ సూర్య కిరణ్ మరియు ఎస్బి ఎం .జిల్లా కోఆర్డినేటర్ ,శ్రీనివాస్ ఎకో క్లబ్ కోఆర్డినేటర్ విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి పసరగొండ రవిగారు మాట్లాడుతూప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు తడి చెత్తను పొడి చెత్తను తమ దైనందిన జీవితంలో అనుసరిస్తూ ముందుకెళ్లాలని వివరించారు.గ్రామ సర్పంచ్,ఎరుకల స్వప్న నరేష్ ఉప సర్పంచ్ నాగరాజు హాజరై తడి పొడి చెత్తను ఏ విధంగా వేరు చేయాలో మన రోజువారి జీవితంలో దానిని ఏ విధంగా అనువదించుకోవాలో వివరించడం జరిగింది.పంచాయతీ కార్యదర్శి నాలగిరి రజిత డిగ్రీ కాలేజీ అధ్యాపకులు వార్డ్ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది మొదలైన వారు పాల్గొన్నారు.

## హామీలు గాల్లో కేటాయింపులు కాగితాల మీదే

- మహిళ సాధికారత మాటల్లోనే-బడ్జెట్లో కనిపించదు
- అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త సుధ

**నల్లబెల్లి ,మార్చి 23(ప్రజా జ్యోతి ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన తాజా బడ్జెట్ మహిళల సంక్షేమానికి తీవ్రమైన అన్యాయం చేసిందని, ఈ బడ్జెట్ పూర్తిగా మహిళ వ్యతిరేక బడ్జెట్ అనేది దీనిని అఖిల భారత ప్రజతంత్ర మహిళా సమైక్య ఏఐ ఎఫ్డి డబ్ల్యు జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఏఐఎఫ్ డి డబ్ల్యు వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త సుధా అన్నారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మహిళల కోసం కేటాయించాల్సిన నిధులు గణనీయంగా తగ్గించబడ్డాయని, మహిళా సంక్షేమ పథకాలకు సరిపడా నిధులు కేటాయించకుండా, కేవలం ప్రకటనలకే పరిమితం కావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం అని, మహిళల ఉపాధి, ఆరోగ్య, భద్రత, విద్య, వంటి కీలక రంగంలో స్పష్టమైన ప్రణాళికలు లేకపోవడం ఈ బడ్జెట్ వైఫై లేని బయట పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు రాష్ట్ర మొత్తం బడ్జెట్లో మహిళలకు కేటాయించిన వాట అతి తక్కువ మాత్రమేనని, ఇది జనాభాలో మహిళలు దాదాపు



50% ఉన్న నేపథ్యంలో మహిళ శిశు సంక్షేమ శాఖకు కేటాయింపు గత సంవత్సరంతో పోలిస్తే పెరుగుదలకు కేవలం 3 నుండి 5 శాతం మాత్రమేనని, అని అన్నారు. మహిళల భద్రత కోసం కీలకమైన షిటీమ్స్, పోలీస్ వ్యవస్థ బలోపేతానికి కేటాయింపులు తగ్గడం గమనార్థం అన్నారు అంగన్వాడి ఆశ వర్కర్ల వేతనాలు పెంపు గురించి స్పష్టమైన ప్రస్తావన లేకపోవడం మహిళా కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జమున, యామిని, కోమల, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు

## రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుంది

- గతంలో,ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రైతులకు పెద్దపీట వేస్తుంది
- ములుగు జిల్లాకు అత్యధిక నిధులు తీసుకొచ్చిన మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు
- పంచాయితీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**రైతును రాజు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,అన్నదాత దేశానికే వెన్నెముక వారిని కంటికి రెప్పలా కాపాడు కోవడం మన ధ్యేయమని పంచాయితీరాజ్ శాఖ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా బైరెడ్డి భగవాన్ రెడ్డి గుంటూరుపల్లిలో మీడియాతో మాట్లాడుతూ.ములుగు జిల్లాకు అత్యధిక నిధులు తీసుకొచ్చిన మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 70 లక్షల మందికి 3600 కోట్ల రూపాయలను బటన్ నొక్కి రిలీజ్ చేశారని,45 రోజుల్లో 3 విడతల్లో 9000 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమకానున్నాయని తెలిపారు.అదేవిధంగా పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, వరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తూ, రైతు కుటుంబాల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం మిర్చి పంటకు ఎన్నడూలేని విధంగా క్వింటాలుకు 20నుండి 25వేల రూపాయలు మిర్చికి గిట్టుబాటు ధరలు కల్పిస్తూ రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడిందని అన్నారు. కేంద్రం బిజెపి ప్రభుత్వం మొన్న రైతులకు ఇవ్వాల్సినంత యూరియా ఇవ్వకపోవడంతో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మెప్పించి రైతులకు యూరియా కొరత లేకుండా చూసింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.అలాగే గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు రైతులకు అనేక రకాల పథకాలను అందజేసి,వారిని ఎల్లప్పుడూ కంటికిరెప్పలా కాపాడుకుంటూ దేశానికి ఒక దిశా నిర్దేశం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. అన్నదాతలకు అండగా నిలుస్తూ బడ్జెట్ కెటాయించిన సిఎం రేవంత్ రెడ్డి,ఆర్థికశాఖ మంత్రి బట్టి విక్రమార్క,మంత్రి సీతక్కకు సహచర మంత్రులందరికీ ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోకథ భాగంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్, గ్రామ కమిటి అధ్యకుడు కట్ల రాజు,సర్పంచ్ పెండెల అశోక్,మాజీ ఎంపిపి బుర్ర సమ్మయ్య,కేశవాపూర్ గ్రామ సర్పంచ్ తోట భద్రయ్య, రామానుజాపూర్ గ్రామ సర్పంచ్ పెండెల అశోక్,ఉప సర్పంచ్ రావుల రవిందర్, వార్డు సభ్యులు,సీనియర్ నాయకులు,మండల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.